# నేనూ యింటాయనా

**మల్లిక్**

**ఆ ఇంటి ముందు 'టులెట్' బోర్డు చూసి ఆగాను.**

గేటు తీసుకుని లోపలికి వెళ్ళి కాలింగ్ బెల్ నొక్కాను. లోపల ఎక్కడో బెల్ మ్రోగడం వినబడింది.

ఒక నిముషం టైమిచ్చి మళ్ళీనొక్కాను

"రంబా హ్హోహ్హోహ్హో.... సాంబ హ్హోహ్హోహ్హో...."

హిందీ పాట వినిపించింది. క్రమ క్రమంగా ఆ పాట దగ్గరౌ కాసాగింది. నా చెవుల్లో గింగురుమని మ్రోగే టైంలో తలుపు తెరుచుకుంది.

"రంబా హ్హోహ్హోహ్హో...."

ఒక చేత్తో చెవి దగ్గర ట్రాన్సిస్టరు పెట్టుకుని రెండోచేత్తో తెరిచిన తలుపు పట్టుకుని నిలబడి ఉన్నాడు ఆయన.

అతని బట్టతల తళతళా మెరుస్తోంది. చీర బోర్డర్‌లాగా బుర్రచుట్టూరా కొన్ని వెంట్రుకలు పలచగా ఉన్నాయ్. దోంసాం ముక్కు క్రింద తుమ్మెదలాగా ఫ్రెంచ్‌కట్ మీసం.

అతనికి బహుశా తలమీద పెరగాల్సిన వెంట్రుకలు కళ్ళమీద పెరిగిపెట్టున్నాయ్- రెప్పలు చాల గుబురుగా ఉన్నాయ్.

"టు లెట్ బోర్డు చూసి వచ్చాను...."

అన్నాను.

"సాంభ హ్హోహ్హోహ్హో...."

ట్రాన్సిస్టరు హోరెత్తి పోతూంది. అయినా దాన్ని చెవికి ఆనించే పట్టుకున్నాడు ఆ మహానుభావుడు.

"ఏమిటంటారూ?"

"టులెట్ బోర్డుచూసి వచ్చాను"

"ఆ?"

"రంభా హ్హోహ్హోహ్హో...."

"టు లెట్....టు లెట్...."

సాధ్యమైనంత గట్టిగా అన్నాను - అరిస్తే గది అద్దెకివ్వనని ఎక్కడ అంటాడో అని భయపడ్తూ,

"గది అద్దెకిస్తారా?" మళ్ళీ గట్టిగా అడిగాను.

"ఏమేవ్....నిన్నే...."

ఆయన లోపలికి చూస్తూ ఓ గావుకేక పెట్టాడు.



ఆ ఏమేవ్ అనబడే ఆవిడ వచ్చింది.

"చూడూ.... ఈ అబ్బాయికి గది అద్దెకు కావాలంట."

ఆవిడ నన్ను ఎగాదిగా చూసింది. క్షణాల్లో ఆవిడకళ్ళు పెద్దవి అయ్యాయి. ఆవిడ ముక్కుపుటాలు అదురుతున్నాయ్.... పెదాలు వణుకుతున్నాయ్.... కళ్ళలో నీళ్ళు తిరుగుతున్నాయ్,

"బాబూ...."

గట్టిగా అరిచింది.

నేను ఉలిక్కి పడ్డాను.

ఏం జరుగుతుందో అర్థం అయ్యేలోగా, నేను ఆవిడ కౌగిట్లో ఉన్నాను.

"వదలండి....వదలండి.... ఏమిటిది?"

గింజుకుని ఎలాగైతేనేం ఆవిడ పట్టు నుండి విడిపించుకున్నాను. ఆవిడ కళ్ళు తుడుచుకుంటూ నిలబడింది.

"మరేం లేదబ్బాయ్....నీ వయసుగల కుర్రాళ్ళు కనబడితే ఆవిడకు మిలట్రీలో ఉన్న మా అబ్బాయే గుర్తుకు వస్తాడు" అన్నాడు యింటాయన,

"రాబాబూ.... గది చూద్దువుగాని"

అంటూ ఆవిడ ముందుకు కదిలింది.

నన్నుచూస్తే వాళ్ళ అబ్బాయి గుర్తుకు వస్తున్నాడు కాబట్టి నాకు గది అద్దెకు దొరకడం ఖాయం అనుకుంటూ ఆవిడని అనుసరించాను.

గది నీటుగా ఉంది. ఎటాచ్డ్ బాత్రూమ్, లావెట్రీ—పెద్ద పెద్ద కిటికీలు రెండు ఉండడంచేత గదిలోకి గాలీ వెలుతురూ బాగానే వస్తుంది.

"అద్దె ఎంతండీ?"

"ఎంతోనా.... నెలకి నూటేభై నాయనా. కరెంటు ఎగస్ట్రా...." అందావిడ సాగదీస్తూ.

నూటయాభయ్యే!!....

"నన్ను చూస్తుంటే మీ అబ్బాయి గుర్తుకు వస్తున్నాడని అన్నారు.... అద్దె మరీ అంతెక్కువచేస్తే ఎలాగండీ....హిహిహి"

"లాభంలేదు బాబూ....మా ఆవిడ డబ్బు దగ్గర చాలా కచ్చితమైన మనిషి" అన్నాడు యింటి యజమాని.

"అదే బాబూ నా బలహీనత" అంది ఆవిడ ముక్కు చీదుతూ.

ఏదో కొడుకు గుర్తుకు వస్తున్నాడంటే ఆశపడ్డాను గానీ హైదరాబాదు నగరంలో అంతకు తక్కువలో గది అద్దెకు దొరకడం సాధ్యం కాని పని. ప్రస్తుతం నేను అద్దెకు ఉంటున్న గది అద్దె కూడా నూటయాభై రూపాయలే. కానీ కరెంటు చార్జీ లేదు. ఈ గది దానికంటే ఎన్నో రెట్లు మేలు. ఇంటాయన వేలు విడిచిన మేనల్లుడెవరో వస్తున్నాడని నన్ను గదిఖాళీ చెయ్యమన్నాడు.



"సరేనండి.... రేపు ఫస్టుకు గదిలో దిగుతాను."

"ఇంతకీ నీ పేరు చెప్పలేదేం బాబూ?"

"బుచ్చిబాబు...." అన్నాను.

ఆవిడ ముక్కుపుటాలు అదిరాయి.... పెదాలు వణకసాగాయి.... "మా అబ్బాయి పేరు...."

నాకు భయమేసింది.

"నేనిక వస్తానండీ...."

చర్రున బయటకి వచ్చేశాను.

○ ○ ○

ఒకటవ తేదీ ఆదివారం కావడంమూలాన ఆరోజే నేను నా గది మార్చేశా. నా స్నేహితుడు చంద్రరావు కూడా సాయంపట్టాడు సామాన్లు చేరవెయ్యడంలో.

అప్పుడు వరండాలో ఉన్న నేం ప్లేటు చూశాను.

వరదరాజులు బి.ఏ.

"అయితే యింటాయన పేరు వరదరాజన్నమాట!" అన్నాడు చంద్రరావు.

"అనుకుంటా.... నేనూ ఆ బోర్డు ఇప్పుడే చూశాను."

"మరి ఆవిడ పేరో?"


"ఏమో.... నాకు తెలీదు. బహుశా ఏమేవో అనుకుంటా" అన్నాను.

చంద్రరావు కళ్ళప్పగించి చూశాడు నా వైపు.

"ఆయన ఆవిడని అలానే పిలుస్తాడు."

గది సర్దడం పూర్తయింది.

ఇంతలో ఇంటాయన వరదరాజులు చెవికి ట్రాన్సిస్టర్ ఆనించుకుని లోపలికి




వచ్చాడు. ట్రాన్సిస్టరులో వెస్ట్రన్ మ్యూజిక్ వస్తుంది.

"టించిక్ టించిక్ టించిక్....టక్‌టక్.. దడ దడ....టించిక్...."

"ఏవయ్ బ్బాయ్....గది సర్దడం పూర్తయిందా?"

పూర్తయిందన్నట్టు తల ఊపాను.

"ఇక్కడ నీకు సౌఖ్యంగానే ఉంటుంది కదూ?"

"సౌఖ్యంగానే ఉందండీ...."

"ఏమంటున్నావో తెలీడంలేదబ్బాయ్... కాస్త గట్టిగా చెప్పు."

"ఆ దిక్కుమాలిన ట్రాన్సిస్టరు చెవిలో పెట్టుకుంటే ఎలా వినబడుతుంది?"

అప్పుడే గదిలోకి వచ్చిన ఇంటావిడ వరదరాజులు చేతిలోని ట్రాన్సిస్టరులాక్కుని కట్టేసింది.

"ఈయనకి సంగీతం అంటే వల్లమాలిన ప్రేమబ్బాయ్" అంది ఆవిడ నాతో.

మరుక్షణం ఆవిడ చూపులు చంద్రరావు మీద పడ్డాయి.

ఆవిడ ముక్కుపుటాలు అదరడం మొదలుపెట్టాయి. పెదాలు వణకసాగాయి. కళ్ళలో నీళ్ళు తిరగసాగాయి.

"వదలండి.... వ ద లం డి....ఛీ.... ఏమిటిది?"

చంద్రరావు ఓ నిముషంపాటు గింజుకుని ఆవిడ పట్టునుండి వదిలించుకోగలిగాడు.

"పాపం ఆవిడని మరోలా అనుకోకురా మన వయసున్న కుర్రాళ్ళని ఎవర్నిచూసినా ఆవిడకి వాళ్ళబ్బాయే గుర్తుకువస్తాడట!" అని నచ్చచెప్పాను చంద్రరావుకి.

"అవును బాబూ.... ప్రస్తుతం మా అబ్బాయి మిలట్రీలో ఉన్నాడు" అన్నాడు వరదరాజులు.

"ఇంతకీ ఈ అబ్బాయి ఎవరు?"

కళ్ళు తుడుచుకుంటూ అడిగింది ఆవిడ.

"ఇతను నా స్నేహితుడండి.... పేరు చంద్రరావు. ఈయన మా యింటాయన వరదరాజులుగారు, ఆవిడేమో ఏమేవ్ గారు—"

పరస్పరం పరిచయం చేశాను.

"ఉండండి బాబూ.... .... టిఫిన్ తెస్తాను...." అంది ఆవిడ వెనక్కు తిరుగుతూ.

"అబ్బే ఇప్పుడెందుకండీ టిఫిన్లూ గట్రా...." చంద్రావు మొగమాటపడ్తూ అన్నాడు.

"మావాడూ అంతే బాబూ.... నీలాగే మొగమాట పడేవాడు...."

ఆవిడ చంద్రావుని చూస్తూ అంది, ఆవిడ ముక్కు-పుటాలు అదురుతున్నాయ్....

నేను రాబోయే ప్రమాదం పసిగట్టాను. చటుక్కున రెండు చేతులూ బారచాపి చంద్రావుకి అడ్డంగా నిలబడుతూ "అబ్బే వాడలాగే అంటాడు.... మీరు వెళ్ళండి.... త్వరగా టిఫిన్ తీసుకు రండి ఏమేవ్‌గారూ" అన్నాను.

ఆవిడ భారంగా కదిలి వెళ్ళింది.

నువ్వు చాల అదృష్టవంతుడివి సుమా అన్నట్టు చూశాడు చంద్రావు. మరేమను కున్నావ్ అన్నట్టు గర్వంగా తల పంకించాను నేను.

రోజులు గడుస్తున్నాయ్.

చంద్రావు నాగదికి అప్పుడప్పుడూ వచ్చిపోతున్నాడు. మా యింటావిడ నాకు టిఫిన్లూ, కాఫీలూ ఇస్తుంది. అప్పుడప్పుడూ భోజనం కూడా పెడ్తుంది. చంద్రావు ఉంటే నాతోబాటు వాడికీ సకల మర్యాదలూ జరుగుతున్నాయ్.

అంతా బాగానే ఉందిగానీ ఎటొచ్చీ ఆవిడకి మిలిట్రీలో ఉన్న వాళ్ళబ్బాయి గుర్తుకొచ్చినప్పుడే నాకు కాస్త ఇబ్బందిగా ఉంటుంది.

ఆరోజు మా ఆఫీసులో డిపార్ట్‌మెంటల్ ఎగ్జామ్‌కి సంబంధించిన సర్క్యులర్ వచ్చింది. ఆ పరీక్షకి కూర్చుని పాసవుతే ప్రమోషను వస్తుంది.

"ఈసారి ఎలాగైనా పరీక్ష పాసవాలి!!"

వెంటనే అప్లికేషను ఇచ్చేశాను. ఆఫీసు నుండి చంద్రావు యింటికివెళ్ళి వాడికి విషయం చెప్పాను.

"ఇకనేం.... ఈరోజునుంచే చదవడం మొదలుపెట్టు. నువ్వు అలిసిపోతే టీ చేసి పెట్టడానికి మీ మమ్మీ కూడా (మా యింటావిడ) ఉందిగా" అన్నాడు వాడు.

కాస్సేపు వాడితో కాలక్షేపంచేసి నాగదికి వెళ్ళాను.

వరదరాజులు ఆదరాబాదరాగా నాకు ఎదురు వచ్చాడు.

"రావయ్యా బాబూ.... ఏవిటీవేళ ఆఫీసునుండి ఇంతాలశ్యంగా వచ్చావ్?" అన్నాడు ఆయాసపడ్తూ.

"ఏవండీ.... ఏవిటి సంగతి?" అని అడిగాను.

"కూ.... కూ...."

లోపలి గదిలోంచి శబ్దం వినబడింది.

"ఏవిటండీ అది?"

"దాని గురించే....పద చెప్తా" అంటూ యింట్లోకి లాక్కెళ్ళాడు వరదరాజులు. లోపల హాల్లో మధ్యపాపిడి తీసుకుని అడ్డనామాలుపెట్టుకుని ఉన్న మధ్య వయస్కుడయిన ఒకాయన ఫ్లూటు వాయించు కుంటున్నాడు.




రంగుల సంక్రాంతిని
రంగరంగ వైభవంగా జరుపుకోండి



విస్తృత శ్రేణీ వస్త్ర సంపదానిలయం
హేండ్‌లూం హౌస్
(ప్రభుత్వ అధ్వర్య సంస్థ)

దేశ నలుమూలలనుండి క్రొత్తగా వచ్చిన పలురకాలైన సిల్క్ మరియు కాటన్ చీరలు, స్త్రీ, పురుషులకు డ్రస్ మెటీరియల్స్-సిల్క్, మరియు కాటన్‌లలో, కుటుంబ సభ్యులందరికి రెడిమేడ్ దుస్తులు, ఉలన్ షాల్స్, పంజాబీ సూట్స్, దుప్పట్లు, షర్టింగులు, ఉన్ని తివాచీలు మొదలయిన వాటినుండి మీకు కావలసినవి ఎంచుకోండి.

హేండ్‌లూం హౌస్

హైదరాబాద్
గాంధీభవన్ ప్రక్కన నాంపల్లి,
ఫోన్ : 550252
సికంద్రాబాద్
బాంబే స్వదేశీ స్టోర్స్ లిమిటెడ్ వద్ద
షోరూమ్ నెం. 2, ఎం.జి. రోడ్
ఫోన్ : 73617
విశాఖపట్టణం
వస్త్ర భవన్ 28-16-21ఎ, సూర్యాబాగ్

"ఈయన పేరు పీతాంబరం. గొప్ప సంగీత విద్వాంసుడు. ఈ అబ్బాయి బుచ్చిబాబు. మనింట్లో అద్దెకి ఉంటున్నాడు" అంటూ పరిచయాలు చేశాడు వరదరాజులు.

"నమస్తే" అన్నాను.

"కూ కూ కూ...." అతను ఫ్లూటు వాయించాడు.

"అంటే నమస్తే అని అర్థం" అన్న మాట. ఒక్కొక్కప్పుడు ఆయన మాటలకి బదులు ఇలా ఫ్లూటునే ఉపయోగిస్తాడు. అందుకే ఆయనకి "సంగీత వీరమణి" అనే బిరుదును కూడా ఇచ్చారు."

పరీక్షలు సరిగ్గా నెల రోజుల్లో ఉన్నాయి చదవడానికి ఆ రోజునుండే ముహూర్తం పెట్టుకున్నాను.

ఎకొ్కంటెన్సీ పుస్తకం తీశాను.

"కూ...."

ఉలిక్కి పడ్డాను నేను.

దగ్గర్లో రైలుస్టేషన్ లేదు. మరి ఈ కూ ఎక్కడిది?....

"కూ.... కూ.... కుక్క కూ...."

నాకేదో అనుమానం వచ్చింది.

గబ గబ వరదరాజులు పోర్షనులోనికి వెళ్లి తొంగి చూశాను.

వరదరాజులు గది మధ్యలో బాసిపట్టు వేసుకుని కూర్చుని ఫ్లూటుతో అవస్థలుపడుతున్నాడు.

నన్ను చూడగానే సంతోషంతో గావు కేక పెట్టాడు.

"ఏమేవ్.... నా మొదటి శ్రోత వచ్చేశాడు...."

ఏమేవ్ వచ్చింది.

"రా బాబూ.... రాకూర్చో...."

"అబ్బే ఏం లేదండీ...." అన్నాను.

"ఇంతకీ ఇది మీకు ఎక్కడిదండీ?" నీరసంగా అడిగాను నేను.

"ఈయన తెగ ముచ్చటపడుతుంటే మద్రాసెళ్ళే ముందు ఆయన ఇది ఇచ్చి వెళ్ళారు బాబూ!

నాకు చిర్రెత్తుకొచ్చింది.

"కదోయ్.... కాస్త వచ్చిందికదూ?" సంబరపడిపోతూ అడిగాడు.

నేను నీరసంగా అవునన్నట్టు తల ఊపాను.

"ఇప్పుడు చూడూ.... కు కు కీ కీ కూ"

నా ఎగ్జామ్స్ గుర్తుకువచ్చి నాకు కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

"హ్రే.... నేను కరుణరసరాగం వాయిస్తున్నానని నీకెలా తెల్సు? చూశావే.... ఇతనికి కళ్ళలో నీళ్ళు తిరిగాయ్.... త్వరలో నేమా సంగీత సద్వాంసుణ్ణి అయిపోతా."

అలా నన్ను ఓ గంటసేపు చిత్రహింస పెట్టాడు వరదరాజులు.

కాకా కీకీ కూహూ అంటూ అతను ఫ్లూటు వాయిస్తుంటే "క" గుణితం లాగా ఉంది.

"ఇహ నే వస్తానండీ" అంటూ లేచాను గదికి వెళ్లి ఉదయం అయిదు గంటలకి అలారం పెట్టుకుని పడుకున్నాను.


ఉదయం అలారం మ్రోగగానే లేచి పుస్తకం పట్టుకున్నాను.

"కూ...."

వరదరాజులు పోర్షన్లోంచి వినబడింది.

నా నవనాడులూ క్రుంగిపోయాయ్.





# చాతెంజివీరుడు.

"నర్స్! పన్నెండో నెంబర్ బెడ్ పేషెంట్ ఏమయినా కోలుకుంటున్నాడా?" అడిగాడు డాక్టరు.

"కోలుకుంటున్నాడనే అనుకుంటానండీ! ఇంతకు ముందు మందు పోసిస్తే– దానిమీద నురగను ఊదేయగలిగాడు–" అంది నర్స్ వెంటనే

"కూకూ.... కుక్క కూ...."

పుస్తకం విసిరికొట్టి లైటార్పి పడుకున్నాను.

మళ్ళీ ఏడు గంటలకు లేచి బ్రష్షు తీసుకుని కొళాయి దగ్గరికి వెళ్ళాను.

వరదరాజులు కూడా అప్పుడే ముఖం కడుక్కుంటున్నాడు.

ఇంకా పూర్తిగా తెల్లారక ముందే మీ యింట్లోంచి కూ కూ.... అని వినిపించింది. ఫ్లూటు ప్రాక్టీసు చేస్తున్నారా?"

"అవునోయ్.... చీకటితోనే లేచి సంగీతం సాధన చెయ్యడం మంచిదట! పీతాంబరం చెప్పాడు."

ఆ రోజు సాయంత్రం ఆఫీసు నుండి చంద్రాప యింటికి వెళ్ళాను.

"అలా బయటికిరా నీతో మాట్లాడాలి. నీ సహాయం కావాలి" అన్నాను.

ఇద్దరం ఓ హోటల్లో మూలనున్న టేబుల్ దగ్గర కూర్చున్నాం.

"చెప్పు.... ఏమిటి నీ సమస్య?"

నేను మా వరదరాజులు ఫ్లూటు సాధనా... నా పరీక్షల గురించీ వివరంగా చెప్పాను.

"పోనీ ఈ మూడు వారాలూ రాత్రుళ్ళు మీ యింటికి వచ్చి చదువుకోనా?" ఆశగా అడిగాను.

"అబ్బే. లాభంలేదు.... ఇంటి నిండా పిల్లలు. ఇందాక నువ్వు చూశావుగా. నీ చదువు అస్సలు సాగదు– మా పిల్లలగోల కంటే ఆ ఫ్లూటు గోలే నయం."

"అయితే ఎలాగా?"

నిముషం గడిచింది.

హఠాత్తుగా టేబులు మీద ఓ గుద్దు గుద్దాడు చంద్రాప.

"దొరికింది...."

మీ యింటికి తక్షణం పద నోరు మూసుకుని జరిగేది చూడు".

మేమిద్దరం యింటికి వెళ్ళేసరికి వరదరాజులు ఫ్లూట్ వాయిస్తున్నాడు.

"వహ్వా.... వహ్వా...."తప్పట్లుకొడ్తూ లోపలికి అడుగు పెట్టాడు చంద్రాప.

"చాలా బాగా వాయిస్తున్నారండీ...."

నాకు మతిపోయింది. వీడు అతన్ని ఇలా ఎంకరేజ్ చేస్తున్నాడేమిటి?!....

గాఠ్ఠిగా వెనక నుండి వాడి పిర్రమీద గిల్లేశాను,

"అమ్మో!...."హఠాత్తుగా గిల్లడంవల్ల కంగారుగా అరిచాడు చంద్రాప.

"ఏమయ్యింది బాబూ?" వరదరాజులు కూడా కంగారుపడ్డాడు.

"అబ్బే....ఇప్పుడు ఫ్లూటు మీద మీరు వేసిన సంగతులకి సంతోషం పట్టలేక అరిచానండీ...."

మళ్ళీ గిల్లుతానేమోనని చటుక్కున నా

సైపు తిరిగి కన్ను కొట్టాడు చంచ్రాపు.

"కూర్చోండి కూర్చోండి.... ఇంకా వినిపిస్తాను" అంటూ ఫ్లూటు అందుకున్నాడు వరదరాజులు.

ఒక అరగంటపాటు "కూకూ...." అంటూ వాయించాడు.

చంచ్రాపు ఆహా....ఓహో అంటూ ఆ కూతలన్నీ వింటున్నాడు.

వాడు అలా తలూపడం చూసి వరదరాజులు మర్నాటి నుండి తన సంగీత సాధన ఇంకా ఎక్కువ చేస్తాడని భయం వేసింది నాకు.

"ఇప్పుడు ఇంట్రవల్...." అన్నాడు ఫ్లూట్ ప్రక్కన పెడ్తూ.

ఏమేవ్‌గారు టీలు ఇచ్చారు.

టీలు త్రాగడం అయిన తరువాత చంచ్రాపు మొదలు పెట్టాడు.

"అన్నట్టు వరదరాజులుగారూ.... మీకు ఉబ్బసం ఉందికదూ?"

"అవును.... ఏం?"

"హయ్యో పాపం...." అన్నాడు చంచ్రాపు చాల బాధపడిపోతూ.

"అదేమిటీ?" అంది వరదరాజులు భార్య కంగారుగా.

"సంగీతం పట్ల ఆయనకున్న ఇష్టాన్ని చంపుకోవల్సిందే.... ఆయన ఫ్లూటు వాయించడానికి వీల్లేదు."

"ఎందుకూ?" వరదరాజులు అయోమయంగా చూశాడు.

"మీకు ఉబ్బసం ఉంది కదా?....ఫ్లూట్ వాయించడంవల్ల ఆయాసం మరీ ఎక్కువై ఉబ్బసం వ్యాధి ఎక్కువైపోతుంది."

హమ్మ చంచ్రాపూ.... మొత్తానికి కొట్టేవు దెబ్బ.

వరదరాజులు విక్కముఖం పెట్టాడు.

"ఏం చేస్తాం.... ఫ్లూటు వాయించే యోగం నాకు లేదు...." అన్నాడు వరదరాజులు దీనంగా.

"చివరిసారిగా....ఒకసారి ఊది చూస్తాను.

"కూ........."

హృదయ విదారకంగా ఒకసారి కూత పెట్టి ఫ్లూటుని ప్రక్కన పెట్టి కళ్ళు తుడుచుకున్నాడు వరదరాజులు.

ఆరోజు చంచ్రాపుకి ఓ రెస్టారెంటులో బ్రహ్మాండమయిన పార్టీ ఇచ్చాను.

ఓ నాలుగురోజులపాటు నా చదువు నిరాటంకంగా సాగిపోయింది.

కానీ ఆ రోజు—

ఆరోజు మామూలుగా మెస్‌కి వెళ్ళి భోజనం చేసివచ్చి రాత్రి తొమ్మిది గంటలకు ఎకౌంటెన్సీ పుస్తకం తెరిచాను.

"కూ....కూ"

ఫ్లూటు కూత నాచెవులకు భయంకరంగా సోకింది.

వరదరాజులు మళ్ళీ ఫ్లూటు వాయించడం మొదలుపెట్టాడా? ఆరోగ్యానికేం పర్వాలేదని ఎవరైన ఆయనకు చెప్పారా?

ఇలా నేను ఆలోచిస్తుండగానే....

"ఢం ఢం ఢం.... టక టక ఢమా ఢమా ఠక్ ఠక్...."

"కూ....కూ"

చెవులు పగిలేలా మోత!....



కంగారుగా వరదరాజులు పోర్షనులోకి పరుగెత్తాను.

అక్కడి సీను చూస్తే వేరే వాళ్ళకు నవ్వు వచ్చేదేమోగానీ నాకు మాత్రం ఏడుపు వచ్చింది.

వరదరాజులు తన మిస్టూ డ్రమ్స్ పెట్టుకుని వాయిస్తున్నాడు. అతని ఎదురుగా ఆవిడ ఫ్లూటు వాయిస్తుంది.

"రావోయ్ రా.... ఈ సంగీతం మీద మమకారం చంపుకోలేక, నేను ఫ్లూటు వాయించకూడదు కాబట్టి ఈ డ్రమ్స్ వాయించడం నేర్చుకుంటున్నాను.... ఇవైతే ప్రమాదం లేదుకదా?" అన్నాడు వరదరాజులు.

"యింట్లో ఫ్లూటుని ఊరికే మూలపడేసి ఉంచడం ఎందుకని అది నేను నేర్చుకుంటున్నాను నాయనా" అంది అతని భార్య.

"కూర్చో.... కాస్సేపు విను...."

"ఢమ ఢమ టక టక టక టక చిక చిక ఢం ఢం.... ఠక్...." కూ.... కుకు....కూ"

నా కళ్ళు తిరిగాయ్.... నాకేమౌతుందో నాకే తెలీడంలేదు.


## సీతారామాంజనేయ సంవాదము

శ్రీ పరశురామ పంతుల లింగమూర్తి గురుమూర్తి ప్రణీతము
(శ్రీ వఝ్ఝల నారాయణ శాస్త్రిలవారి టీకా తాత్పర్యసహిత విశేషవ్యాఖ్యలతో)

ఇందులో :

సర్వాత్మ భావనము- వైరాగ్య స్వరూపము-చతుర్వింశతితత్త్వము- పరమాత్మ స్వప్రకాశత్వము-ఓంకార స్వరూపాది నిరూపణలు-వర్ణాశ్రమధర్మ వివేచనము- శ్రీ రామ మంత్ర మహత్మ్యము-శ్రీ రామచంద్ర దర్శనా సౌలభ్యసూత్ర యోగము-యోగ భేదములు-అభ్యాస నియమములు- ఖేచరాదిముద్రలు-దశవిధ ప్రణవనాదములు-ఈశ్వరుని విరాట్స్వరూపము-జీవబ్రహ్మైక్య విచారము-నైమిత్తిక ప్రళయ స్వరూపము మొదలగునవి సవివరణములుగా పొందుపరచబడినవి.

శ్రీ వేదం వేంకటరాయ శాస్త్రిగారి సుదీర్ఘ పీఠిక-శ్రీ బాపుగారి త్రివర్ణ ముఖ పత్రం అమూల్య అలంకారాలు! అందమైన ప్లాస్టిక్ కవరుతో

వెల రూ. 50-00

ఎం.ఓ. ద్వారా రు. 45-00 లు పంపినవారికి మిగతా రు. 5-00 లకే వి.పి.పి. ద్వారా పంపబడుతుంది.

## శ్రీ అరుణా బుక్ హౌస్

నెం.103, నిరాయణ మొదలి వీధి, మద్రాసు-600079.

వైపు తిరిగి కన్ను కొట్టాడు చంచ్రలావు.

"కూర్చోండి కూర్చోండి.... ఇంకా వినిపిస్తాను" అంటూ ఫ్లూటు అందుకున్నాడు వరదరాజులు.

ఒక అరగంటపాటు "కూకూ...." అంటూ వాయించాడు.

చంచ్రలావు ఆహా....ఓహో అంటూ ఆ కూతలన్నీ వింటున్నాడు.

వాడు అలా తలూపడం చూసి వరదరాజులు మర్నాటి నుండి తన సంగీత సాధన ఇంకా ఎక్కువ చేస్తాడని భయం వేసింది నాకు,

"ఇప్పుడు ఇంట్రవల్...." అన్నాడు ఫ్లూట్ ప్రక్కన పెడ్తూ.

ఏమేవ్‌గారు టీలు ఇచ్చారు.

టీలు త్రాగడం అయిన తరువాత చంచ్రలావు మొదలు పెట్టాడు.

"అన్నట్టు వరదరాజులుగారూ.... మీకు ఉబ్బసం ఉందికదూ?"

"అవును.... ఏం?"

"హయ్యో పాపం...." అన్నాడు చంచ్రలావు చాల బాధపడిపోతూ.

"అదేమిటీ?" అంది వరదరాజులు భార్య కంగారుగా.

"సంగీతం పట్ల ఆయనకున్న ఇష్టాన్ని చంపుకోవల్సిందే.... ఆయన ఫ్లూటు వాయించడానికి వీల్లేదు."

"ఎందుకూ?" వరదరాజులు అయోమయంగా చూశాడు.

"మీకు ఉబ్బసం ఉంది కదా?....ఫ్లూట్ వాయించడంవల్ల ఆయాసం మరీ ఎక్కువై ఉబ్బసం వ్యాధి ఎక్కువై పోతుంది."

హమ్మ చంచ్రలావూ.... మొత్తానికి కొట్టేవు దెబ్బ.

వరదరాజులు దిక్కుముఖం పెట్టాడు.

"ఏం చేస్తాం.... ఫ్లూటు వాయించే యోగం నాకు లేదు...." అన్నాడు వరదరాజులు దీనంగా.

"చివరిసారిగా....ఒకసారి ఊది మానేస్తాను."

"కూ.........."

హృదయ విదారకంగా ఒకసారి కూత పెట్టి ఫ్లూటుని ప్రక్కన పెట్టి కళ్ళు తుడుచుకున్నాడు వరదరాజులు.

ఆరోజు చంచ్రలావుకి ఓరెస్టారెంటులో బ్రహ్మాండమయిన పార్టీ ఇచ్చాను.

ఓ నాలుగురోజులపాటు నా చదువు నిరాటంకంగా సాగిపోయింది.

కానీ ఆ రోజు—

ఆరోజు మామూలుగా మెస్‌కి వెళ్ళి భోజనం చేసివచ్చి రాత్రి తొమ్మిది గంటలకు ఎకౌంటెన్సీ పుస్తకం తెరిచాను.

"కూ....కూ"

ఫ్లూటు కూత నాచెవులకు భయంకరంగా సోకింది.

వరదరాజులు మళ్ళీ ఫ్లూటు వాయించడం మొదలుపెట్టాడా? ఆరోగ్యానికేం పరవాలేదని ఎవరైన ఆయనకు చెప్పారా?

ఇలా నేను ఆలోచిస్తుండగానే....

"ధం ధం ధం.... టక టక ధమా ధమా తక్ తక్...."

"కూ....కూ"

చెవులు పగిలేలా మోత!....



కంగారుగా వరదరాజులు పోర్షనులోకి పరుగెత్తాను.

అక్కడ్కి నేను చూస్తే వేరే వాళ్ళకు నవ్వు వచ్చేదేమోగానీ నాకు మాత్రం ఏడుపు వచ్చింది.

వరదరాజులు తన మెడ్లూ డ్రమ్స్ పెట్టుకుని వాయిస్తున్నాడు. అతని ఎదురుగా ఆవిడ ఫ్లూటు వాయిస్తుంది.

"రావోయ్ రా.... ఈ సంగీతం మీద మమకారం చంపుకోలేర, నేను ఫ్లూటు వాయించకూడదు కాబట్టి ఈ డ్రమ్స్ వాయించడం నేర్చుకుంటున్నాను..... ఇదైతే ప్రమాదం లేదుకదా?" అన్నాడు వరదరాజులు.

యింట్లో ఫ్లూటుని ఊరికే మూలపడేసి ఉంచడం ఎందుకని అది నేను నేర్చుకుంటున్నాను నాయనా" అంది అతని భార్య

"కూర్చో.... కాస్సేపు విను...."

"ధమ ధమ టక టక టర టర చిక చిక ధం ధం.... తక్...." కూ.... కుకు-.... కూ"

నా కళ్ళు తిరిగాయి.... నాకేమౌతుందో నాకే తెలీడంలేదు.


# సీతారామాంజనేయ సంవాదము

శ్రీ పరశురామ పంతుల లింగమూర్తి గురుమూర్తి ప్రణీతము
(శ్రీ వఝల నారాయణ శాస్త్రిలవారి టీకా తాత్పర్యసహిత విశేషవ్యాఖ్యలతో)

ఇందులో :

సర్వాత్మ భావనము- వైరాగ్య స్వరూపము-చతుర్వింశతితత్త్వము- పరమాత్మ స్వప్రకాశత్వము-ఓంకార స్వరూపాది నిరూపణలు-వర్ణాశ్రమధర్మ వివేచనము- శ్రీరామ మంత్ర మహత్మ్యము-శ్రీ రామచంద్ర దర్శనా సౌలభ్యసూత్ర యోగము-యోగ భేదములు-అభ్యాస నియమములు- షట్చక్రాదిముద్రలు-దశవిధ ప్రణవనాదములు-ఈశ్వరుని విరాట్స్వరూపము-జీవబ్రహ్మైక్య విచారము-నైమిత్తిక ప్రళయ స్వరూపము మొదలగునవి సవివరణములుగా పొందుపరచబడినవి.

శ్రీ వేదం వేంకటరాయ శాస్త్రిగారి సుదీర్ఘ పీఠిక-శ్రీ బాపుగారి త్రివర్ణ ముఖ పత్రం అమూల్య అలంకారాలు! అందమైన ప్లాస్టిక్ కవరుతో

వెల రూ. 50-00

ఎం.ఓ. ద్వారా రు. 45-00 లు పంపినవారికి మిగతా రు. 5-00 లకే వి.పి.పి. ద్వారా పంపబడుతుంది.

శ్రీ అరుణా బుక్ హౌస్
నెం.103, నైనియప్ప మొదలి వీధి, మద్రాసు-600079.